## బలహీన వర్గాల ఆవేదనే గుర్రం జాషువా సాహిత్యం


ధర్నాచౌక్, అక్టోబర్ 4, ప్రభాతవార్త: దళిత, బలహీన వర్గాల ఆవేదనే గుర్రం జాషువా సాహిత్యమని సీనియర్ జర్నలిస్టు శంకర్ నారాయణ అన్నారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్, ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్, ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్‌ల ఆధ్వర్యంలో వివిధ రంగాల ప్రముఖులకు గుర్రం జాషువా జాతీయ సాహితీ కళా సేవా ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైై శంకర్‌నారాయణ మాట్లాడుతూ జాషువా ప్రతి కావ్యం సులభ శైలిలో ఉండి, ప్రతి ఒక్కరినీ చదివిస్తుందని అన్నారు. యువ కవులు ఆయన శైలిని అవగాహన చేసుకొని రచనలు చేయాలని సూచించారు. అలూరి విల్సన్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో సరోజ, దేవసేన, అంజనీకుమారి, జ్యోతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీనివాస్‌నాయుడు, శర్మ తదితరులు సినీగీతాలాపన చేసి, ఆహుతులను అలరించారు.

## గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని దోభీఘాట్ ప్రాంతవాసుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని దోభీఘాట్ వాసుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంతాన్ని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, వాటర్‌బోర్డు మేనేజర్ కృష్ణమోహన్, జిహెచ్‌ఎంసి అసిస్టెంట్ మేనేజర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

కంటోన్మెంట్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాలో ్ల నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక బుధవారం తెలిపారు.



హైదరాబాద్ వార్త

# కుర్చీకి లక్షలు పెట్టి.. రూ. కోట్ల మామూళ్ల ప్లాన్

## అవినీతికి అడ్డాగా కూకట్‌పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయం



### అధికారుల లీలలు.. ఇష్టారాజ్యంగా వసూళ్లు

### ఈ ఆఫీసుకు వెళితే జేబులు లూటీ

కూకట్‌పల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త: కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి అడిగినన్నీ మామూళ్ళు ఇవ్వనిదే పనులు చేయడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వసూళ్ళను నేరుగా కాకుండా బ్రోకర్లతో చేయిస్తూ ఏసీబీకి దొరక్కుండా కొందరు అధికారులు జిమ్మిక్కులకు పాల్పడుతున్నారు. ఏసీబీ అధికారుల నిఘా లేకపోవడంతో అధికారులకు భయం లేకుండా పోయింది. ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో ఎక్కువ కొనుగోలు, అమ్మకాలు జరుగుతుండడంతో రిజిస్ట్రేషన్‌కు వచ్చే వారి తాకిడి అధికంగా ఉంటుంది. మామూళ్ళు ఇచ్చే స్తోమత లేక పనులు జరుగని వారు అనేక అవస్థలకు గురవుతున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ఆస్తి విలువను బట్టి లంచాలు డిమాండ్ చేస్తున్నారు. వివిధ రిజిస్ట్రేషన్లకు గాను నిత్యం లక్షలాది రూపాయల మామూళ్ళు వస్తున్నాయి. ఈ కార్యాలయంలో బ్రోకర్లదే హవా నడుస్తుంది. వారిని సంప్రదించకుండా నేరుగా అధికారుల వద్దకు వెళితే పనులు కావడంలేదు. ఎవరిని సంప్రదిస్తే పని జరుగుతుందో కూడా కార్యాలయ అధికారులు చెబుతారు. ఉన్నతాధికారుల నిఘా కొరవడడంతో కొందరు అధికారులు మామూళ్ళ కోసం రిజి స్ట్రేషన్ కోసం వచ్చే వారిని తమ చుట్టూ తిప్పుకుంటున్నారు. లంచాలు ఇస్తే సరే లేదంటే ఏవేవో సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయడంలేదు. ఈ కార్యాలయంలో కొందరు వసూల్ రాజాలుగా మారి రిజిస్ట్రేషన్‌కు వచ్చే వారి నుంచి అందినంత దండుకుంటున్నారు. ఒక్క డాక్యుమెంట్ పని పూర్తయి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి వేలకు వేలు. లక్షలాది రూపాయలు లంచాలు ఇవ్వాల్సి వస్తుదంటే ఎంతగా ఇక్కడ అవినీతి పేరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇల్లు, ప్లాటు, ఫ్లాటు, భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్లకు పెద్ద మొత్తంలో మామూళ్ళు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు చెల్లించని వారిని డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు.

అయితే బ్రోకర్లతో అధికారులు డబ్బులు వసూలు చేయిస్తూ తాము ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయడం లేదని అధికారులు తెలివిగా చెబుతున్నారు. ఈ అవినీతి తతంగమంతా బయట ప్రైవేట్ వ్యక్తులు, కొందరు సన్నిహితులైన వ్యక్తులతో జరుగుతుందనేది వాస్తవం. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆస్తి విలువను బట్టి లంచాల డిమాండ్ ఉన్నది. ఇప్పటికైనా అవినీతి నిరోధక శాఖ అధికారులు కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు

**ప్రతి పనికి ఓ రేటు.. ఇవ్వకుంటే పగలే చుక్కలు..** కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి అధికారులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటి వసూలుకు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని వారి ద్వారా అక్రమ వసూళ్ళకు పాల్పతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయడానికి ప్రయత్నిస్తే వారి పనులను పెండింగ్ పెట్టిపలు మార్లు తిప్పుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పనులు పూర్త వ్వాలంటే ముందు అధికారులను కలిస్తే పనులు జరుగవు.. బ్రోకర్లు, మధ్యవర్తులను కలిసి పని గురించి చెబితే సదరు వ్యక్తి ఆపనికి ఎన్ని డబ్బులు ఖర్చు అవుతాయో చెబుతాడు. డబ్బులు ముట్టచెబితే పని త్వరగా పూర్తవుతుంది. లేదంటే పనులు కాక కార్యాలయం చుట్టూ తమ కాళ్ళ చెప్పులరిగేలా తిరుగాల్సిందే.

**కుర్చీకి లక్షలు పెట్టి రూ.కోట్ల మామూళ్ళ ప్లాన్** లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కూకట్‌పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కుర్చీ దక్కించుకున్న ఓ అధికారి వడ్డీతో సహా రాబట్టేందుకు మామూళ్ళ దారి పట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిత్యం లక్షల మామూళ్ల వచ్చే విధంగా దృష్టి పెట్టి అడ్డదారిలో రూ.కోట్లు కూడబెట్టేందుకు ప్లాన్ వేసినట్లుగా ఇక్కడ జరుగుతున్న అక్రమ వసూళ్ళను బట్టి తెలుస్తోంది. రిజిస్ట్రేషన్లకు వచ్చే వారిని కొందరు అధికారులు మామూళ్ళ కోసం ముప్పు తిప్పలు పెడుతున్నారు. చిన్న పని నుంచి పెద్ద పనిదాకా ఏ పనికైనా ఓ రేటు నిర్ణయించి మరీ జలగల్లా లంచాల కోసం పీడిస్తున్నారు. ఇక్కడ కొందరు అధికారులు మామూళ్ళ కోసం ప్రజల్ని జలగల్లా పీడిస్తున్నా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదు.

# ఒక్కొక్కరిది ఒక్కొక్క బాధ!

## కుషాయిగూడ పోలీసు స్టేషన్ పరిధిలో వేర్వేరు ఘటనలో నలుగురు మృతి



గంగాభవాని



దినేష్ దాస్



భాగ్యమ్మ




కొండపర్తి పవన్

కుషాయిగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందగా, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలమై, అప్పుల బాధ తదితర కారణాలతో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్ బి కాలనీ వెంకటేశ్వర నగర్కు చెందిన శాంతం ఇంట్లో ఒంటరిగా నెల 19న భాగ్యమ్మ(48) ఉంటుంది. ఈ ఉదయం గ్యాస్ స్టవ్ పై వంట చేస్తుండగా గ్యాస్ లీకాయ్ చీరకు మంటలంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. హాహాకారాలు విన్న స్థానికులు బాధితురాలిని వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ రోజు మృతి చెందినారు. కృష్ణానగర్ కు చెందిన డి. హైమ గంగా భవాని(21) గృహిణి, భర్త శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగి. వీరి స్వగ్రామలు వెస్ట్ గోదావరి జిల్లా, మూడు సంవత్సరాల క్రితం వీరికి వివాహం జరిగింది. 2 సంవత్సరాల వయస్సు కలిగిన పాప ఉంది. భార్య, భర్తల విభేదాల కారణంగా డి .హైమగంగా భవాని21) రాత్రి భర్త నిద్రిస్తున్న సమయంలో సీలింగ్ ఫ్యాన్కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అదేవిధంగా డాక్టర్ ఎ ఎస్ రావు నగర్ ఎల్ఐజి కాలనీకి చెందిన కొండపర్తి పవన్( 21) హబ్సిగూడలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ప్రేమ విఫలమైన కారణంగా మనస్థాపానికి గురై ఇంట్లో తన బెడ్రూంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇదే క్రమంలో జార్ఖండ్ ప్రాంతానికి చెందిన సిఐఎస్ఎఫ్ జవాన్ దినేష్ దాస్( 36) గత రెండు సంవత్సరాల క్రితం బదిలీపై ఎన్ ఎఫ్ సి కంపెనీకి వచ్చారు. ఎన్ఎఫ్సీ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నారు. అప్పుల బాధ భరించలేక మంగళవారం రాత్రి ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇద్దరు యువతులు అదృశ్యం, మరో వ్యక్తి మిస్సింగ్

### యువతుల్లో ఓ డాక్టర్







వరుసగా భానోత్ నందిని, మహియా తరణం, నన్నపనేని కార్తిక్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వేరు వేరు సంఘటనల్లో గత రెండు రోజుల్లో ఇద్దరు యువతులు, మరో వ్యక్తి అదృశ్యం అయిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే మిస్సింగ్ అయిన ఇద్దరు యువతులు ఒకే కాలనీకి చెందిన వారు కావడం గమనార్హం. యాదృచ్ఛికమైనా ఆ ఇద్దరు యువతులు మిస్సింగ్ అయిన విధానం ఒకే తీరుగా ఉండటం మరో విశేషం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహియా తరణం (24) సోమాజిగూడలోని యశోద హాస్పిటల్‌ల గత పది రోజులుగా డాక్టర్‌గా శిక్షణలో ఉన్నారు. యధావిధిగా మంగళవారం శిక్షణకు వెళ్ళిన ఆమె మొబైల్ నుంచి తాను ఆస్ట్రేలియా వెళుతున్నానని, తన కోసం వెతకొద్దని తండ్రి గఫార్ మొబైల్‌కు సంక్షిప్త సందేశం వచ్చింది. కంగారుపడిన ఆయన ఆమె మొబైల్‌కు ఎన్నిసార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో, ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా బీహార్‌కు చెందిన మరో సహచర డాక్టర్ నదియాతో గత 8 నెలలుగా మహియా ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. ఆమె పంపిన సందేశం మేరకు నిజంగా ఆస్ట్రేలియాకే వెళ్ళిందా లేదా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ ఎ.గణేష్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా సబ్జా కాలనీకి చెందిన భానోత్ నందిని (23) జక్బర్ షోరూంలో పని చేస్తుంది. అయితే సోమవారం డ్యూటీకి వెళ్ళకుండా సెలవుతో ఇంట్లోనే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కూరగాయల నిమిత్తం యువతి తండ్రి ఉపేందర్ మార్కెట్‌కు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చే వరకు బానోత్ నందిని ఇంట్లో లేదు. నందిని మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ వచ్చింది. కంగారుపడిన ఆయన బంధువులకు, యువతి పనిచేసే షోరూమ్‌లో ఎంత ప్రయత్నించినా జాడ దొరకలేదు. వెంటనే ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చివరగా సాయి అనే యువకుని మొబైల్ నుండి ఆ యువతికి ఫోన్ కాల్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని యువతి ఆచూకి కోసం వెతుకుతున్నట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. మరొక సంఘటనలో ఫిలింనగర్‌లోని భగత్ సింగ్ కాలనీలో మిత్రులతో కలిసి ఉంటున్న నన్నపనేని కార్తిక్ (28), స్వస్థలం కృష్ణా జిల్లాలోని గుడివాడ. నగరంలోని ఒక యూట్యూబ్ ఛానల్‌లో కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే బయటికి వెళ్ళిన కార్తిక్ మిత్రులకు అందుబాటులోకి రాలేదు. ఏదో పని నిమిత్తం బిజీగా ఉన్నాడని భావించిన మిత్రులు, మరుసటి రోజు కార్తిక్ మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో ఆయన మిత్రుడు బీభీమ ప్రవీణ్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై పి.విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మైనార్టీల అభ్యున్నతికి పాటు పడుతున్న ప్రభుత్వం

### హోం మంత్రి మహమూద్ అలీ



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త : మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, ఆరాంఘర్ చౌరస్తాలోని మెట్రో క్లాసిక్ గార్డెన్‌లో బుధవారం మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌తో కలిసి డ్రైవర్ కమ్ ఓనర్ పథకం కింద మంజూరైన కార్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఛైర్మన్ ఇంతియాజ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్, కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు ధర్మారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా దసరా పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ మున్సిపల్ కారా ్యలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పండుగలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 30అంతస్తుల నుంచి పడి ఎలక్ట్రీషియన్ దుర్మరణం

### యాజమాన్యం నిర్లక్ష్యంతోనే మృతి : మృతుడి భార్య



మృతుడు వెంకట భీమేష్

నార్సింగి, అక్టోబర్ 4 ప్రభాతవార్త : 30.అంతస్థుల పైనుంచి కింద పడ్డ ఓ ఎలక్ట్రీషియన్ సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చెందిన అమలాపురం ప్రాంతానికి చెందిన వీరస్వామి కుమారుడు అడపా వెంకట భీమేష్(35) భార్యా, బిడ్డలతో కలిసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని బోరబండ రాజ్‌నగర్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఇక్కడే ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ జీవిస్తున్నాడు. బుధవారం గండిపేట మండలం నార్సింగిలోని రాజపుష్ప అపార్ట్‌మెంట్ వద్ద ఏసీ ఫిట్ చేసేందుకు తోటి ఉద్యోగి అంజీతో కలిసి వచ్చాడు. 30వ అంతస్థులో ఏసీ ఫిట్ చేస్తూ ప్రమాదవశాత్తు 4.వ,అంతస్థు బేస్‌మెంట్‌పై పడ్డాడు. నడుం, తల, ఛాతి భాగాలలో బలయమైన గాయాలై, తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తోటి ఉద్యోగులు 108కు ఫోన్ చేయగా అక్కడికి వచ్చిన వారు భీమేష్‌ను పరీక్షించి మృతి చెందినట్లు ప్రకటించారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య నాగ వీర వెంకట సత్య జ్యోత్స్న దేవి సంఘటనా స్థలానికి వచ్చి నా భర్త దుర్మరణం చెందడానికి రాజపుష్ప యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, 30.అంతస్థుల పైన పని చేసే వారికి ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదని, సదరు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కిస్మత్‌పూర్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 4 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ, కిస్మత్‌పూర్, పీరం చెరువు ప్రాంతాలలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ స్థానిక కార్పోరేటర్లతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల పర్వదినాలకు సమానమైన ప్రాధాన్యతనిస్తుందన్నారు. బోనాలు, రంజాన్, గణేష్ నవరాత్రులు, బతుకమ్మ పండగలకు రాష్ట్ర ప్రభుత్వం బియ్యం, చీరలు పంపిణీ చేస్తుందన్నారు. ఎవరి మతాలు వారు ఆచరించుకుంటూనే ఇతరుల మతాలను గౌరవించినప్పుడే సోదర భావం పెరుగుతుందని తెలిపారు. ప్రజలంతా బతుకమ్మ, దసరా వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. బతుకమ్మ పండగ సందర్భం గా తీరొక్క పూలను జలాశయాలలో నిమజ్జనం చేస్తారని, ఈ పూలు జలాశయంలోని నీటిని శుద్ధి చేస్తాయన్నా రు. పూర్వం ప్రజలంతా బావులు, కుంటలు, చెరువుల నీరు తాగే వారని, పూలను వాటిలో వేయడం వలన హానికరమైన సూక్ష్మజీవులు చనిపోయేవని తెలిపారు. సనాతన ధర్మంలో ఏ పర్వదినం చేసినా దాని వెనుకాల ఆరోగ్య రహస్యం దాగి ఉంటుందని మహేందర్‌గౌడ్ వివరించారు. ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్ ముదిరాజ్, బిఆర్‌ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు శ్రీలతగౌడ్, సాగర్‌గౌడ్, పద్మావతి యాదవ్, నాయకులు గోపాల్, పాపయ్యయాదవ్, ఖాజా పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి : మంత్రి తలసాని



బిసీ బంధు చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసం వద్ద సనత్ నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన 400 మంది బిసీ కులవృత్తి దారులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కుల వృత్తి దారులు నిరాదారణకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కేసిఆర్ నాయకత్వంలో కుల వృత్తులను ప్రోత ్సహించడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి పేదలకు ¤సొంత ఇంటి కళ నెరవేర్చిన ఘనత ¤సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆశయన్న, కార్పోరేటర్లు హేమలత, హేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు ఆకులరూప, అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హారిక, కంటోనె ్మంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, శ్యామ్, నళిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల కోసం పనిచేస్తా

### బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



డివిజన్ సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త: నిరంతరం ప్రజల కోసం పనిచేస్తానని ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హామినిచ్చారు. నాచారం డివిజన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆద్వర్యంలో నాచారంలోని నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో డివిజన్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ తన గెలుపు కోసం నాయకులు, కార్య కర్తలు కష్టపడి సైనికుల్లా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు తెలియజేయాలని వారికి ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, నాయకులు సాయిజన్ శేఖర్, కొరపాక అంజి, విఠల్ యాదవ్, ఈఎస్ఐ డైరెక్టర్ మారయ్యతో పాటు సుమారు ఐదు వందల మందికి పైగా పాల్గొన్నారు.

## నేడు పాతబస్తీలో పర్యటించనున్న ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

చార్మినార్, అక్టోబరు 4 ప్రభాతవార్త : ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఈ నెల 5వ తేదీ గురువారం పాతబస్తీలోని యాకుత్‌పుర, కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గాలలోని పలు ప్రాంతాలలో పర్యటించనున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు డబీర్‌పుర, మొగల్‌పుర డివిజన్‌లలో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారని ఎంఐఎం పిఆర్‌ఓ మహ్మద్ తౌఫిక్ తెలిపారు. అనంతరం ఆయన కార్వాన్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నాలానగర్ డివిజన్ పరిధిలోని అమన్ ఆసుపత్రి, మెహరాజ్ కాలనీ, హాకీంపేట్ రోడ్డు ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి పనులు ప్రారంభచటంతో పాటు శంకు స్థాపనలు చేయనున్నారు. కాగా ఇప్పటికే ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని శాలిబండ, ఘాన్సీ బజార్ డివిజన్‌తో పాటు యాకుత్‌పుర, కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గాలలోని పలు డివిజన్లలో కోట్లాది రూపాయలు విలువ గల పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల సమయం కావటంతో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారు.

# పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలి

### మంత్రి తలసాని సమక్షంలో అంబర్‌పేట్ బిఆర్‌ఎస్ అసమ్మతి నాయకుల బుజ్జగింపు



అంబర్‌పేట్ అసమ్మతి నేతలతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త: అధికార పార్టీ బిఆర్‌ఎస్ నాయకుల బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడానికి ముందే అంబర్‌పేట్ నియోజకవర్గంలో అసమ్మతులు చల్లార్చేందుకు నగర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రంగంలోకి దిగారు. బుధవారం తన నివాసంలో అంబర్‌పేట్ నియోజకవర్గానికి చెందిదిన బిఆర్‌ఎస్ అసమ్మతి నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అసమ్మతి నేతలు లేవనెత్తిన అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని తెలుసు అంటూ మరికొన్ని వింటూ పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రి కెటిఆర్ ప్రత్యేక సమయం మీకోసం తీసుకుని మీకు న్యాయం జరిగేలా చూస్తానని భవిష్యత్‌లో పార్టీ మరిన్ని అవకాశాలు కల్పిసానతమని మంత్రి తలసాని అసమ్మతి నేతలను సముదాయించారు. నియోజకవర్గానికి చెందిన ఇంచార్జ్ ఎడన్ల సుధాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డిపిరెడ్డి, గరిగంటి శ్రీదేవి, పులిజగన్, సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్‌రెడ్డి ,గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా, బద్దుల ఓంప్రకాశ్ యాదవ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్‌లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌పై వ్యతిరేకత వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లలో ఎమ్మెల్యే తమతో వ్యవహరించిన తీరును మంత్రి తలసానికి వివరించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పట్ల అధిష్టానం పునరాలోచించాలని వారు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయానికి అందరం కట్టుబడి ఉండాలని పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో సీనియర్ నాయకులు తోలుకునూరి కృష్ణగౌడ్, గిరిధర్‌గౌడ్, మురళీకృష్ణ, నగేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది: ఎమ్మెల్యే మాధవరం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ప్రపంచ వేదికలపై తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ బాలాజీ నగర్ డివిజన్‌లోని మొత్తం 5కోట్ల రూపాలయతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 రోజులుగా సాగిన పాదయాత్రలో అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న పనులు గుర్తించి ప్రజల నుంచి స్వీకరించిన వినతులను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిధులు మంజూరు చేస్తూ పనులు పూర్తి చేసేందుకు శంకు స్థాపన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పాల్గొన్నారు.

## ఎల్.బి.నగర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కనీస మౌళిక సదుపాయలను కల్పించి సమస్యలు లేకుండా చూస్తామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలో భారత్ బెంజ్ షోరూం నుంచి రాఘవేంద్రకాలనీ వరకు, ముదిరాజ్ కాలనీ, లక్ష్మిప్రియకాలనీ, పీఅండ్‌టీకాలనీ, సాయిబాబాకాలనీ, గజ్జిపుల్లయ్య కాలనీ, సత్యనారాయణకాలనీ, తదితర కాలనీలలో డ్రైనేజీ పనులు, నేషనల్ హైవే నుంచి జగదాంబ కాలనీ వరకు, మారం అపార్టుమెంట్, గాయత్రినగర్ కాలనీలలో సీసీరోడ్లు మొత్తం 9.50 కోట్ల రూపాయల పనులకు ఆయన బుధవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎల్.బి.నగర్‌నుంచి హయత్ నగర్ వరకు మెట్రో పొడిగింపుకు డీపీఆర్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధిని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఎల్.బి.నగర్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, జలమండలి 10-ఎ జిఎం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌సాగర్, గుడాల మల్లేష్, మల్లీశ్వరి, రాకేష్‌కుమార్, బండారిభాస్కర్, గోవిందచారి పాల్గొన్నారు.

## రేవంత్ కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి



రేవంత్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజ్‌గిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి మారుతినగర్‌కు చెందిన రేవంత్ (లడ్డు) అమెరికాలో ఇటీవల హార్ట్ ఎటాక్ చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కలిసి పరామర్శించడం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జిఎన్‌వి సతిష్‌కుమార్, గుండా నిరంజన్, సంతోష్ రాందాస్, పిట్ల నాగరాజు, కోటేష్, సత్యనారాయణ, సంపత్‌రావు, పార్థసారథి, ధరణి కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

**బిజేఆర్‌నగర్‌లో చీరల పంపిణీ...** ఈస్ట్‌ఆనంద్‌భాగ్ డివిజన్ బిజేఆర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన బతుకమ్మచీరల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న చీరలను అందరూ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిట లక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, బ్రమ్మయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేటర్లపై దౌర్జన్యాలను సహించం

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ గుర్రంగూడలో అభివృద్ధి పనులశంకుస్థాపన కార్యక్రమాల సందర్భంగా స్థానిక బిజెపి కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌లపై బిఆర్ఎస్ నాయకులు దౌర్జన్యంగా ప్రవర్తించడాన్ని మహేశ్వరం నియోజకవర్గ బిజెపిఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఖండించారు. సాక్షాత్తు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎదుటే అధికారిక కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రెచ్చిపోయి బిజెపి కార్పొరేటర్లపై అనుచితంగా ప్రవర్తించడం దారుణమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను సొంత బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లాగా నిర్వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇక ముందు బిజెపి నాయకులు, కార్యకర్తల జోలికి బిఆర్ఎస్ నాయకులు వస్తే సహించేది లేదని తాట తీస్తామని అందెల హెచ్చరించారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు : లచ్చిరెడ్డి



డ్రైనేజీ సమస్య పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, అక్టోబరు 4 ప్రభాతవార్త:** బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ సాయిరాం కాలనీలో నిత్యం డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్లపై చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి సమాచారం అందజేసారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ బుధవారం సంబంధిత జలమండలి మేనేజర్ సిరివెన్నెలతో కలిసి డ్రైనేజ్ పైప్‌లైన్లను పర్యవేక్షించారు. సమస్య పరిష్కారమయ్యే విధంగా సంబంధిత వాహనంతో శుభ్రం చేయించాలన్నారు. ఇటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధానకార్యదర్శి ముదుపు సందీప్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవరెడ్డి, కోటేశ్వరరావు, గిరిధర్, ఎం.డి గౌస్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు : కార్పొరేటర్ శాంతిశేఖర్




బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ప్రతి పండుగను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారంలోని వార్డు కార్యాలయంలో పేద మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పండుగలను ఘనంగా నిర్వహించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కామేశ్వరీ, సువర్ణ, సుగుణాకర్ రావు, సుజాత, రవి, శేఖర్ రెడ్డి, వార్డు అధికారులు సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...** ప్రభుత్వం అందజేసే బతుకమ్మ చీరెలను బుధవారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కౌండిన్య భవన్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పరిపాలన అధికారి రాజుగౌడ్, వెంకటేష్, శ్రావణీ తధితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో బతుకమ్మ చీరల పంపిణీ : బేతి



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి, డిసి శ్రీనివాస్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్‌లో బతుకమ్మ చీరలపంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు బోడ్రాయి సమీపంలోని మహిళా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డిసి శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. అన్ని డివిజన్ కేంద్రాలలో వీటిని అందజేస్తారని, రేషన్‌కార్డు జిరాక్స్ అందజేసి చీరలు తీసుకోవాలని డిసి శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి కోరారు. అనంతర తెలంగాణ క్రీడాకారులకు ప్రోత్సహకంగా అందజేసే స్పోర్ట్స్ కిట్లను క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గరిక సుధాకర్, అరటికాయల భాస్కర్, వేముల సంతోష్‌రెడ్డి, గుడి మధుసూధన్‌రెడ్డి, పరమేష్, వినోద్, నరేందర్, కమ్యూనిటి అర్గనైజర్లు, మహిళలు పాల్గొన్నారు.

## యూ టర్న్‌ల మూసివేతతో ఇబ్బందులు

### పెద్దఅంబర్‌పేట నుంచి హయత్‌నగర్ వరకు నిత్యం ట్రాఫిక్‌జాంతో వాహనదారుల అవస్థలు

**హయత్‌నగర్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** జాతీయ రహదారి విస్తరణ పనులలో కాంట్రాక్టరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపాల కారణంగా పెద్దఅంబర్‌పేటనుంచి హయత్‌నగర్‌వరకు నిత్యం ట్రాఫిక్ జాం అవుతోంది. ముఖ్యంగా హయత్‌నగర్‌లో బావర్చి హోటల్ నుంచి పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు అన్ని చోట్ల యూటర్న్‌లను మూసివేయడంతో దాదాపు మూడు-నాలుగు కిలోమీటర్ల మేర వాహనదారులు వారి గమ్యాలను చేరుకోవడానికి అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. వర్డ్ అండ్ డీడ్ స్కూల్ వద్ద బంజారాకాలనీ సమీపంలో, లక్ష్మారెడ్డిపాలెం తారాపురి కాలనీ, పెద్దఅంబర్ పేటగ్రామంలోకి వెళ్లేదారితోపాటు పెద్దఅంబర్‌పేట అంబేద్కర్ విగ్రహంవద్ద అధికారులు యూటర్న్‌లు మూసివేయడంతో బంజారాకాలనీ, సీతారాంపురం కాలనీవాసులతో పాటు సూర్యవంశి, లక్ష్మారెడ్డిపాలెం, పెద్దఅంబర్‌పేట గ్రామస్థులు హయత్‌నగర్‌నుంచి తమ నివాసాలకు వెళ్లే సమయంలో ఔటర్ రింగు రోడ్డు జంక్షన్ సమీపానికి వెళ్లి వాహనాలను యూటర్న్ తీసుకుని రావల్సి వస్తోంది. ఇదిలా ఉండగా... జాతీయ రహదారి పనుల కోసం వాహనాలను నూతనంగా వేసిన రోడ్డుకు మళ్లించడం... వాహనదారులు అక్కడక్కడ రాంగ్ రూట్‌లో రావడంతో నిత్యం ట్రాఫిక్ జాం అవుతోంది. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. సాయంత్రం వేళ పెద్దఅంబర్‌పేట నుంచి హయత్‌నగర్ వరకు రావడానికి కనీసం గంట సమయం పడుతుంది. దీనిపై అధికారులు దృష్టిసారించి వెంటనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

## బాలాపూర్ జడ్పీ విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వనస్థలిపురం డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి సహకారంతో షీ టీంకు సంబంధించిన వారు విద్యార్థులకు షీ టీం ఎందుకు ఏర్పాటు చేశారు.. ఏ విధంగా ఉపయోగించుకోవాలి.. సైబర్ నేరాలు, మోసపూరితమైన లోన్ యాప్‌లు, హ్యూమన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, బాల్య కార్మికులు, మంచి-చెడు అలవాట్లు, కమ్యూనిటీ పోలీసింగ్, సిసి కెమెరాల ఆవశ్యకత-ఉపయోగాలు అనే అంశాలపై విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. అదే విధంగా డయల్ 100, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111, సైబర్ హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 8712662662లను అవసరమైనప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు.

## వంద పడకల ఆసుపత్రి సాధించిన బిఎల్ఆర్ కృషి భేష్ : కొత్త రామారావు..

**కుషాయిగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు కావడానికి బండారు లక్ష్మారెడ్డి చేసిన కృషి అనిర్వచనీయమని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్లో సిఎం కేసీఆర్ చిత్రపటానికి కార్యకర్తలు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి మంజూరు కోసం ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మంత్రి హరీష్‌రావు ద్వారా ఆసుపత్రిని సాధించి ఘనత దక్కించుకున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరి శ్రీనివాస్, బేతాళ బాల్రాజ్, మురళీ పంతులుషేర్ మణెమ్మ, కుమారస్వామి, శోభారెడ్డి సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలి

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లోని ఆరోగ్య కేంద్రంలో సమస్యలను బుధవారం సిపిఎం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్, డా.సౌందర్యలత తదితరులను కలిసి ఆరోగ్య కేంద్రంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని సమస్యలపై పరిష్కారానికి జిల్లా వైద్యాధికారి తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎర్రం శ్రీనివాస్, ఎం.డి.గౌస్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు,బాలయ్య, నామాల శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌పై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నాయకుల నిరసన

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్‌ను చూసి ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సిఎం కెసిఆర్‌పై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీకి సిఎం కెసిఆర్ అంటే భయం పట్టుకుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణలో జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, వి.బి.నరసింహా, కె.జగన్, కిషన్‌గౌడ్, నారాయణరెడ్డి, మహేందర్, నర్సింగ్‌రావు, రామానుజం, బింగి శ్రీనివాస్, యాదగిరి, అశోక్‌చారి, సుభద్ర, సైనాజ్, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం : రాగిడి

**రామంతాపూర్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటి పథకాలపై బుధవారం రామంతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాగిడి మాట్లాడుతూ పార్టీ తీసుకుని వచ్చిన డిక్లరేషన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు అన్నిప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సుధాకర్‌చారి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, వినోద్ ముదిరాజ్, రజాక్, సందీప్, మల్లేష్‌యాదవ్, మహిళా నాయకురాలు మంజుల, జహంగీర్‌బాబు, సాయిగౌడ్, మురళీకృష్ణ, శ్యాం కుమార్, నరసింహా, ఎం.డి.గౌస్, అశోక్ యాదవ్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తెలంగాణకు అందిస్తున్న సహకారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి : అందెల



ఛాయ్ పే చర్చలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేస్తున్న అందెల శ్రీరాములు

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ఇక్కడి ప్రజల సంక్షేమానికి అందిస్తున్న చేయూత విషయమై మహేశ్వరం నియోజకవర్గ ప్రజల్లో ప్రచారం చేయాలని నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గడప గడపకు బిజెపి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జల్‌పల్లి మున్సిపాలిటీలో పర్యటించిన శ్రీరాములు యాదవ్ విరామ సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఛాయ్ పే చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి, ప్రజల అభ్యున్నతికి ప్రధాని సహకరించడంలేదన్న బిఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. ప్రధానిగా ఉంటూ ఆయన తెలంగాణకు ప్రకటించిన నిధులు, అభివృద్ధికి ఇచ్చిన సహకారం, సంక్షేమ పథకాలకు అందించిన నిధుల వివరాలను ప్రజలకు తెలియజేయాలని అందెల కోరారు. సమిష్టిగా పని చేసి మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి జెండాను ఎగురవేద్దామని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్ యాదవ్, సుధాకర్, శంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మైనింగ్ జోన్ బాధితులకు చెక్కులను అందజేత : ఎమ్మెల్యే మంచిరెడ్డి



బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** రంగారెడ్డిజిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బండరావిరాల, చిన్నరావిరాల గ్రామాలలో గత ప్రభుత్వాల అనాలోచిత పాలనవల్ల మైనింగ్ జోన్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన 50 మంది రైతులకు 9.9కోట్ల రూపాయల విలువ చేసిన చెక్కులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి అందజేశారు. మిగిలిన 159మంది రైతులకు సర్వే నం.293/1లో ప్లాట్ల కేటాయింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం కల్పించాలన్నారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి, ప్రశాంత్ (బంటీ)లను గ్రామస్తులు, రైతులు ఘన స్వాగతం పలికి సత్కరించారు.

## మధురా ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ



పేదలకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పేదలకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, పేదలకు తన వంతు సహాయం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు సుధాకర్‌చారి, డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్, వినోద్ ముదిరాజ్, రజాక్, సందీప్, మల్లేష్‌యాదవ్, మహిళా నాయకురాలు మంజుల, జహంగీర్‌బాబు, సాయిగౌడ్, మురళీకృష్ణ, శ్యాంకుమార్, నర్సింహ్మ, ఎం.డి.గౌస్, అశోక్ యాదవ్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



దోమల నివారణకు చర్యలు చేపడుతున్న కమిషనర్ శ్రీకాంత్, సిబ్బంది

**తుర్కయాంజాల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** కలుషిత నీటితో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటా చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని, అత్యవసరం ఉంటే కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దోమలనివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాలలో, ఖాళీ కుండీలలో, పాత టైర్లలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్ వాడాలని పేర్కొన్నారు. త్వరలో వైద్య విభాగ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లగురం విజయానంద్‌రెడ్డి, జవాన్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



బతుకమ్మ చీరల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని శ్రీ పురం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లోని పలు ప్రాంతాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని మహిళలందరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుసిడి ఇంఛార్జి రామకృష్ణ, అండాలు, పద్మ, వేణుగోపాల్, కొండారెడ్డి, కృష్ణ, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : బలాల



మాధవనగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. సైదాబాద్ మాధవనగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాధవనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.శివనారాయణ, జోగేశ్వరరావు, సుజాత, పుష్పలత, రాజశేఖర్, నాయకులు కనుకుల రవీందర్‌రెడ్డి, గిరిధర, సుమంత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అక్బర్‌బాగ్ డివిజన్‌లో...** అక్బర్‌బాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ. 4.30 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుతో బండారి లక్ష్మారెడ్డి బేటి



మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న 100పడకల ఆస్పత్రి కేటాయిస్తూ జివో జారీ చేయడంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం మంత్రి హరీష్‌రావును కలిసి అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ఎంతో చొరవ తీసుకుని ఆసుపత్రి నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారని, ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలకు కొత్త ఆసుపత్రి నిర్మాణంతో సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ ప్రభుదాస్



రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రబుదాస్

**కుషాయిగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎస్వీ కాలనీ, మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రబుదాస్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ డివిజన్ ఎస్‌బి కాలనీ నిర్మలనగర్‌లో నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. డివిజన్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో సమతుల్యమైన అభివృద్ధి చేపడుతున్నామన్నారు. కాలనీవాసులకు సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, శంకర్రావు, రంగసాయి శేఖర్ గౌడ్, దండెం నరేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఏర్పాటవుతున్న సిసి రోడ్ల నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కారొ ్పరేటర్ పెద్దబావి శ్రీని వాస్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన 1వ డివిజన్‌లోని టిఎస్ఆర్ కాలనీలో నిర్మిస్తున్న రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లలో అభివృద్ధికి మంత్రి కృషి చేస్తున్నారనీ ఇందులో భాగంగా జరుగుతున్న అభివృద్ధిపనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విష్ణు, నీలకంఠం అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లలో బతుకమ్మ చీరల పంపిణీ : కార్పొరేటర్లు



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి..

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జెజెనగర్ లోని వార్డు కార్యాలయం, తమిళ బస్తీలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డివిజన్‌కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి హాజరై కాలనీవాసులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరు తమకు కేటాయించిన సెంటర్ల వద్ద బతుకమ్మ చీరలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు శివ, మహేష్, రాజేస్, సాయి, నారాయణ, శ్యామ్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దీన్‌దయాల్‌నగర్‌లో..** వినాయక్‌నగర్‌డివిజన్ దీన్‌దయాల్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి బతుకమ్మ చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ మల్లికార్జున్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాములు, సుజాత, పావని, జ్యోతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.